# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

క్రైస్తవ మాసపత్రిక

## మీకొక సదవకాశము!

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న "సత్య వాణి" యను రేడియో కార్యక్రమముద్వారా లక్షలాది ప్రజలు గొప్ప ఆత్మీయ మేలులను పొంది యున్నారు. మరికొందరు మేము ప్రచురించిన తెలుగు పుస్తకములద్వారా మేలు పొంది యున్నారు.

మీరు బైబిలు సత్యములను సులువుగా గ్రహించు నిమిత్తము మేము ముద్రించిన సత్యవాణి రేడియో ప్రసంగములు, తదితర పుస్తకములు 25 రకములు మావద్ద ఉన్నవి. అవియేగాక రాబోవు రెండు సంవత్సరములలోను సత్యవాక్కు మాసపత్రికను మీరు క్రమముగా పొందవలెనంటే ఈ దిగువ చిరునామాకు రూ. 10/- లు మాత్రము పోస్టేజీ ఖర్చులకు పంపించి మీ పేరు నమోదు చేయించుకొనండి! మీ యింటిలో ఒక మినీ క్రైస్తవ గ్రంథాలయాన్ని తెరవండి!!

**SATYAVANI**
(P.O. Box 80) Seshagiri Rao St.
KAKINADA-533 004

గమనిక :- మీరు M.O. పంపునప్పుడు, మాకు ఉత్తరములు వ్రాయునప్పుడు, మీ అడ్రసులో మార్పు కలిగినప్పుడు మీ సత్యవాక్కు నంబరును మాకు తెలియజేయండి. ఇది అత్యవసరం!!

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH

**P.O. Box 80, KAKINADA, A.P. 533 001**

Editor :
**J. C. CHOATE**

Managing Editor :
**JOSHUA GOOTAM**

Pleading for Restoration of First Century Christianity

సంచిక **4** నవంబరు **1986** సంపుటి **7**

# సంపాదకీయము

## దొంగిలించే పాపము

*(The Sin of Stealing)*

"దొంగిలకూడదు" అనేది పది ఆజ్ఞలలో ఒకటి (నిర్గమ 20:15). ఇది దేవుడు తన ప్రజలకు ఇచ్చిన ఆజ్ఞ; అయితే మానవులు ఏర్పరచుకొనిన చట్టములన్నిటిలోను ఇది ఇమడ్చబడి యున్నది. అట్లే ప్రతి మతము ఈ ఆజ్ఞను తమ నియమావళిలో ఇమిడ్చి యున్నది. ఏలయనగా ఒకడు తనకు చెందని దేదయినను దొంగిలించుట సాంఘికముగాను నైతికంగాను తప్పు. ఈ యాజ్ఞ దొంగను ఖండించి, నిర్దోషిని సంరక్షించుట కియ్యబడింది.

పరుని దేదయినను, అతని సహచరిగాని సొమ్ముగాని దొంగిలింపబడవచ్చును. యిది చిన్న దొంగతనము, లేక పెద్ద దొంగతనము అని చెప్పబడవచ్చును. ఈ దొంగతనాలు వ్యక్తిగతంగాను లేక భారీ ఎత్తునను చేయబడవచ్చును. అయితే అది ఏమయినను, ఎక్కడ జరిగినను, ఎవరు జరిగించినను అది దొంగతనమే. అది దేవుని ఆజ్ఞకు వ్యతిరేకమైనది గనుక దాన్ని చేయుట పాపము.

యిది పది ఆజ్ఞలలో ఒకటియైనను, యోహాను 1:17 మత్త
5:17, 18; హెబ్రీ 5:17, 18 ప్రకారము మోషే ధర్మశాస్త్రముతో సహా ఈ యాజ్ఞ అంతమొందినది. అయితే ఈ యాజ్ఞను క్రీస్తు తన క్రొత్త నిబంధనలో ఇమిడ్చాడు గనుకను, క్రొత్త నిబంధన క్రింద మనము ఇప్పుడున్నాము గనుకను, ఈ యాజ్ఞకు మనము బద్ధులమై యున్నాము. దొంగతనమనే పాపము ఇప్పటి కింకను మానవ జాతిని పీడించుచున్నది గనుక దాన్ని గూర్చిన ఆజ్ఞ క్రీస్తు చట్టములో ఇమడ్చబడింది.

దొంగతనమును గూర్చి వర్ణించుటకు లేఖనములలో కొన్ని పదములు ఉపయోగించబడ్డాయి. వాటిని పరిశీలింతము. పౌలు ఇట్లన్నాడు: "ఎదుటివానికి బోధించు నీవు నీకు నీవే బోధించుకొనవా? దొంగిలవద్దని ప్రకటించు నీవు దొంగిలెదవా?" (రోమా 2:21). "దొంగిలువాడు ఇక మీదట దొంగిలక అక్కరగలవానికి పంచిపెట్టుటకు వీలు కలుగు నిమిత్తము తన చేతులతో మంచిపని చేయుచు కష్టపడవలెను" (ఎఫెసీ 4:27, 28). "దొంగ దొంగతనమును, హత్యను, నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడని" క్రీస్తు చెప్పాడు (యోహాను 10 : 10). ఈ లేఖనములను బట్టి దొంగిలుటను ప్రభువు ఖండించుచున్నాడని గ్రహించగలము.

దోచుకొనుట అనే పదము కూడ బైబిలులో ఉపయోగింపబడినది. "గొర్రెల దొడ్డిలో ద్వారమున ప్రవేశింపక వేరొక మార్గమున ఎక్కువవాడు దొంగయు దోచుకొనువాడునై యున్నాడు" అని క్రీస్తు చెప్పాడు (యోహాను 10:1). "భూమిమీద మీ కొరకు ధనము కూర్చుకొనవద్దు; ఇక్కడ చిమ్మెటయు తుప్పును తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు. పరలోకమందు మీ కొరకు ధనము కూర్చుకొనుడి; అచ్చట చిమ్మెటయైనను తుప్పైనను దాని తినివేయదు, దొంగలు కన్నమువేసి దొంగిలరు" అని ఆయన బోధిం

చాడు (మత్త 6:19-21). దొంగలు, లోభులు, త్రాగుబోతులు, దోచుకొనువారు దేవుని రాజ్యానికి వారసులు కానేరరని పౌలు చెప్పాడు (1 కొరింథీ 6:10). పేతురు ఇట్లు చెప్పాడు: "మీలో ఎవడును నరహంతకుడుగా గాని, దొంగగా గాని, దుర్మార్గుడుగా గాని పరులజోలికి పోవువాడు గాని బాధ అనుభవింపతగదు" (1 పేతురు 4:15). "దురాలోచనలు నరహత్యలు వ్యభిచారములు వేశ్యాగమనములు దొంగతనములు అబద్ధ సాక్ష్యములు దేవదూషణలు హృదయములోనుండియే వచ్చును" అని యేసుప్రభువు చెప్పాడు (మత్త 15 : 19). పైన చెప్పుకొనిన లేఖనములను బట్టి దొంగిలుట, దోచుకొనుట మొదలగునవి దేవునికి మానవునికి వ్యతిరేకమైన పాపమని గ్రహించగలము.

లేఖనాల్లో మనకు కొందరు దొంగలు ప్రముఖంగా కనబడ్తారు. యెరికో పట్టణం కూలిన తరువాత నిషేధించబడిన దానిలోని దొంగిలించిన ఆకాను పాతఃబంధనలో కన్పడుచున్నాడు. తత్ఫలితముగా ఇశ్రాయేలీయులు హాయివద్ద ఓడింపబడ్డారు. "ఆకాను యెహోషువతో- ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు విరోధముగా నేను పాపము చేసినది నిజము. దోపుడు సొమ్ములో ఒక మంచి షీనారు పైవస్త్రమును, రెండువందల తులముల వెండిని, ఏబది తులముల ఎత్తుగల ఒక బంగారు కమ్మిని నేను చూచి వాటిని ఆశించి తీసికొంటిని; అదిగో నా డేరా మధ్య అవి భూమిలో దాచబడియున్నవి; ఆ వెండి దానిక్రింద ఉన్నదని ఉత్తరమిచ్చి తాను చేసినదంతయు ఒప్పుకొనెను" (యెహోషువ 7:20, 21). అతడు దేవుని ఆజ్ఞను ఉల్లంఘించాడు, ఇశ్రాయేలీయులకు అపజయము కలుగజేసాడు, తనపాప ఫలితాన్ని అనుభవించాడు. అతడు, అతని వారందరు రాళ్లతో చావగొట్టబడ్డారు. ఒకడు దొంగిలిన తరువాత, ఇప్పుడు గాకపోతే మరొకప్పుడు తప్పక శిక్ష ననుభవిస్తాడు. దానినుండి అతడు తప్పించుకొనలేడు. (రోమా 6:23 ను చదువుము).

లేఖనాల్లో ఇస్కరియోతు యూదా ఇంకొక దొంగగా కన్పడుచున్నాడు. అతడు 12 మంది అపొస్తలులలో ఒకడైనను, అతనియొద్ద డబ్బుసంచి యుండేది. మరియు ప్రభువును ముప్పయి వెండినాణెములకు అప్పగించేసాడు. దేవాలయములో క్రయవిక్రయములు చేయువారిని యేసు దొంగలని పిలిచాడు (మత్త 21 : 13). యేసు ఇద్దరి దొంగల మధ్య సిలువవేయబడ్డాడు (మత్త 27 : 33). మరల అననీయ సప్పీరాలు కూడ దొంగలే. తమ పాపము వలన ప్రాణాలను కోల్పోయారు (అపొ. కా. 5:1-11).

ఈ రోజుల్లో దొంగిలువారు, దోచుకొనువారు ఉన్నారా! అవును తప్పక యున్నారు. ప్రపంచమంతటా యున్నారు. ఈరోజుల్లో జేబుదొంగలున్నారు, మరికొందరు ఎక్కడికి వెళ్ళినను పరులది ఎత్తుకు పోయేవారున్నారు, మరికొందరు పరీక్షలలో మోసం చేస్తారు. కొందరు తమ దాంపత్య జీవితంలో మోసగిస్తారు; మరికొందరు పన్నులలో మోసగిస్తారు. ఇంకా ఇండ్లను, ఆఫీసులను, బ్యాంకులను దోచుకొనే వారున్నారు. ఇట్టివారిని గూర్చి మనం అనేకము చెప్పుకొనవచ్చును.

అయితే దేవుని యొద్ద దొంగిలుట ఘోరమైన పాపమని మనం తెలుసుకోవాలి. దేవుని కియ్యవలసిన దాన్ని ఇయ్యకపోవడం దొంగిలిడమే. క్రైస్తవులలో అనేకులు ఈ విషయంలో అపరాధులు. పాత నిబంధన కాలంలో దేవుడు దశమభాగాన్ని కానుకగా కోరాడు, గాని మనకాలంలో అయితే మనము అభివృద్ధి పొందినకొలది ఇవ్వాలని ఆయన కోరాడు. యిది దశమభాగము కంటే ఎక్కువే (I కొరింథీ 16 : 1, 2; 2 కొరింథీ 9 : 7). దేవుని కియ్యవలసిన రీతిగా ఇయ్యనప్పుడు మనమాయన యొద్ద దొంగిలుచున్నాము. తన కాలములోని ప్రజలకు దేవుడేమి చెప్పాడో మలాకీ ఇట్లు వ్రాసాడు: "మానవుడు దేవుని యొద్ద దొంగిలునా ? అయితే మీరునా యొద్ద దొంగిలితిరి; దేని

విషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు. పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలితిరి; ఈ జనులందరు నాయొద్ద దొంగిలుచునే యున్నారు, మీరు శాపగ్రస్తులై యున్నారు. నా మందిరములో ఆహారముండునట్లు పదియవ భాగమంతయు మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీనిచేసి మీరు నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి పట్టజాలనంత విస్తారముగ దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినువేయు పురుగులను నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనము చేయవు. మీ ద్రాక్షచెట్లు ఆహారఫలములను రాల్పకయుండునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3 : 8-12).

యిది పాతనిబంధన కాలములో చెప్పబడినను, ఈ సూత్రము క్రీస్తు చట్టప్రకారము మరింత యదార్థమైనది. పాతనిబంధనలో వారు దశమ భాగాన్ని యిచ్చారు. క్రొత్తనిబంధనలో మనము అభివృద్ధి జెందినకొలది యివ్వాలి. అపొ. పౌలు ఇట్లు చెప్పాడు: "కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంట కోయును అని ఈ విషయమై చెప్పవచ్చును. సణుగుకొనకయు, బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనినప్రకారము ఇయ్యవలెను; దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును" (2 కొరింథీ 9:6, 7). అవును దేవుని ప్రజలనేకులు ఆయనయొద్ద దొంగిలుచున్నారు. దేవునియొద్ద దొంగిలి, దాని పర్యవసనాన్ని ఎదుర్కొనకుండా ఎవరు ఉండలేరు.

దొంగిలుటను అరికట్టాలంటే మారుమనస్సు పొందాలి. దొంగిలు వాడు దొంగిలక తన చేతులతో మంచి పని చేయుచు కష్టపడాలి (ఎఫెసీ 4:28). నీవు ఏ రకమైన దొంగతనము చేయుచున్నను నీవు దాన్ని విసర్జించి సత్ప్రవర్తనను అలవరచుకొనాలి. నీ పాపాన్ని గూర్చి మారుమనస్సు పొందితే దేవుడు తప్పక క్షమిస్తాడు. క్రీస్తు నామాన్ని ఒప్పుకొని పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందుము (అపొ.కా. 17:30; 2:38). క్రైస్తవుడవై రహస్యంగా దొంగతనంచేస్తూ, మోసగిస్తూ యుంటే నీవు మారుమనస్సు పొంది ప్రభువుయొద్ద క్షమాపణను వేడుకొనుము. నీ సంగతి ఇతరులు ఎరిగినవారైతే వారియొద్ద నీ తప్పిదములను ఒప్పుకొని దేవునియొద్ద క్షమాపణ వేడుకొనుము (యాకో 5:16). నీవు మోసగించి, దొంగిలుటవలన అపరాధిగా యుంటావు. అట్లుగాక నిష్కపటుడవై మంచిమనస్సు సత్ప్రవర్తన కలిగియుంటే నీవు భయపడనవుసరం లేదు. నీవు మాటలోను, క్రియలోనుకూడ క్రైస్తవుడుగా యుండగలవు.

---

## సంస్కరణోద్యమ కారులలో ప్రాథమిక తప్పిదము

*The Basic Error of the Protestant Reformation)*

ఒక చెట్టు యొక్క ఫలములను బట్టి దాని మంచి చెడ్డలను నిర్ణయింప వచ్చును. అదే విధముగా మత సంస్కరణోద్యమము అనేక మంచి ఫలితములను సాధించినది. ఈ ఉద్యమము విస్తరించిన దేశములను, ఈ ఉద్యమము విస్తరింపక పాతమార్గములనే అనుసరించుచున్న దేశములతో పోల్చి చూచినపుడు మత సంస్కరణోద్యమము సాధించిన మంచి ఫలితములను నిశ్చయముగా చూడగలము.

మత సంస్కరణోద్యమకారులు వారి యొక్క రెండు నినాదములంత మట్టుకే జీవించియున్నచో ప్రపంచ మత చరిత్ర మరి యొక

విధముగా నుండెడిది. మత సంస్కరణోద్యమ కారులు అవలంబించిన రెండు నినాదములు ఈక్రింద పొందుపరచబడినవి.

"విశ్వాసి యొక్క సార్వత్రిక యాజకత్వము"
"ప్రొటెస్టాంటుల విశ్వాసము బైబిలు గ్రంథమే."

ఇట్టి ఉన్నతమైన నినాదములను సహితము ప్రొటెస్టాంటులు వెనుకకు త్రోసివుచ్చి అనేకులు, కేథలిక్కులు యాజకత్వమునకు బద్ధులుగా యున్నట్లు, అనేక విశ్వాస ప్రమాణ గ్రంథములను అనుసరించుచున్నారు.

"మత సంస్కరణోద్యమము" అనుపదమునందే పొరబాటు కన్పించుచున్నది. రోమను కేథలిక్కు సంఘమే సంఘమనియు దానిని ప్రక్షాళన చేయవలసిన అవసరము గలదనియు ఈ ఉద్యమము ఆరోపించుచున్నది. బైబిలు గ్రంథమును నిజాయితిగా పఠించుటవలన రోమను కేథలిక్కు సంఘము నూతన నిబంధన సంఘము కాదనియు, కనీసము అందు యొక భాగము కూడా కాదనియు తెలియుచున్నది. ఏలయనగా రోమను కేథలిక్కు సంఘము మానవ పారంపర్యాచారములచే కట్టబడినది. వీటిని గూర్చి యేసుక్రీస్తు ఖచ్చితముగా వివరించినాడు (మత 15 : 8, 9). వీటి సిద్ధాంతములను ఆచార్య వ్యవహారములను బట్టి అవి ఎంత సత్యదూరముగ నున్నవో గ్రహింపవలసి యున్నది.

ఈ మత సంస్కరణ ఉద్యమకారులు వారి తప్పుడు బోధలగు శిశు బాప్తిస్మము, ముంచుటకు బదులుగా చిలకరింపు మున్నగు వాటి నెన్నటినో కేథలిక్కులనుండి అరువు తెచ్చుకొనిరి. రెవరెండ్ లేదా పూజ్యనీయుడు అను బిరుదుగూడ కేథలిక్కులనుండే సంగ్రహింపబడినది. అయితే ఈ పదము దేవునికే చెందునని వాక్యము తెల్పుచున్నది. (కీర్త 111:9).

## ఆరంభ దోషము

అయినప్పటికి మతసంస్కరణోద్యమకారులు అవలంబించిన తీవ్ర మైన తప్పిదము కేథలిక్కులయొద్ద నుండి సంగ్రహించినది కాదు. ఏల యనగా బైబిలు ఏమి బోధించినప్పటికి, ఒకడు సంఘము నిర్దేశించిన క్రియల మూలముననే రక్షింపబడునను రోమను కేథలిక్కుల బోధకు వ్యతిరేకముగా ఈ మతసంస్కరణోద్యమకారులు పాటుపడిరి. యేసు క్రీస్తునందుగల విశ్వాసమువలన రక్షింపబడుదుమని ప్రొటెస్టాంటులు బోధింపబడిరి (యోహా 3 : 16). ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల వలన మనము రక్షింపబడము (తీతు 3 : 5). ఈ విధముగా మను ష్యులు 'విశ్వాసమువలన మాత్రమే' రక్షింపబడుదురనెడి తప్పుడు అభి ప్రాయమునకు వచ్చిరి. మత సంస్కరణోద్యమము అవలంబించిన విశ్వాస ప్రమాణ గ్రంథములలో నొక ప్రముఖ గ్రంథము యిట్లు చెప్పుచున్నది; "విశ్వాసమువలన మాత్రమేయనునది చాలా సంపూర్ణ మైన ఆదరణతో నిండిన సిద్ధాంతమని చెప్పుచున్నది. అయితే దేవుని వాక్యము అట్లు బోధించుట లేదు. ఒక వ్యక్తి యేసుక్రీస్తునందు విశ్వాసముంచవలెనని దేవుని వాక్యము బోధించుచున్నది (యోహా 8:24). అతడు యేసుక్రీస్తు మాటలను నమ్మవలెను (రోమా 10:17) మనము క్రీస్తు మాటలను తిరస్కరించినచో ఆయనను తిరస్కరించినట్లే యని గ్రహింపుము. "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరించని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్య దినమందు వానికి తీర్పుతీర్చును" (యోహా 12:48). ఆ వాక్యముతో ఈ దిగువ గల వాక్యమును జతచేయుము. "క్రీస్తు బోధయందు నిలి యుండక దానిని విడిచి ముందునకు సాగు ప్రతివాడును దేవుని అంగీక రింపనివాడు; ఆ బోధయందు నిలిచి యుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు (II యోహా: 9).

# 9

## విధేయత చూపు విశ్వాసము

యేసుక్రీస్తునందుగల విశ్వాసము వలన మనము రక్షింపబడితిమి. విధేయత చూపు విశ్వాసమువలన మనము రక్షింపబడితిమి (రోమా 1:5, రోమా 16 : 26, యోహా 3:36). తనకు విధేయులగు వారినందరిని యేసు రక్షించునని పరిశుద్ధాత్మ తేటగా చెప్పుచున్నాడు. ఆయన తనకు విధేయులైనవారి కందరికిని నిత్యరక్షణకు కారకుడాయెను" (హెబ్రీ 5 : 9). విధేయత చూపు విశ్వాసమువలన తప్ప దేవుడు ఎన్నడును మానవులను అంగీకరింపలేదని దేవుని గ్రంథమంతటిని బట్టి మనకు అర్థమగుచున్నది. ఇందుకు హేబెలు నుండి పౌలువరకు కూడ ఎట్టి మినహాయింపు లేదని గ్రహింపుము. "కాబట్టి విశ్వాస సంబంధులే విశ్వాసముగల అబ్రాహాముతో కూడ ఆశీర్వదింపబడుదురని" దేవుని గ్రంథము చెప్పుచున్నది (గలతి 3 : 9). అబ్రాహాము దేవుని మాటకు విధేయత చూపకమునుపుగాక విధేయత చూపిన తరువాతనే ఆశీర్వదింపబడెను. "నీవు నీకు ఒక్కడే అయ్యున్న నీ కుమారుని ఇయ్య వెనుక తీయక యీ కార్యము చేసినందున నేను నిన్ను ఆశీర్వదించి ఆకాశ నక్షత్రములవలెను సముద్రతీరమందలి యిసుకవలెను నీ సంతానమును నిశ్చయముగా విస్తరింప జేసెదను. నీ సంతతివారు తమ శత్రువులగవిని స్వాధీనపరచుకొందురు. మరియు నీవు నా మాట వినినందున భూలోకములోని జనములన్నియు నీ సంతానమువలన ఆశీర్వదింపబడునని నాతోడని ప్రమాణము చేసియున్నానని" యెహోవా అబ్రాహామునకు రెండవమారు ప్రత్యక్షమై తెలియజేసెను (ఆది 22:16-18). ఆసంతానము క్రీస్తని తెలియుచున్నది (గలతి 3:16).

దేవుని మాటకు విధేయుడైనందున అబ్రాహాము ఆశీర్వదింపబడెను. విధేయత తరువాత దీవెన వచ్చును. విశ్వాసులకు తండ్రియైన అబ్రాహామువలె మనము దీవింపబడుదము. కాబట్టి బైబిలు అంతటిలోను విధేయత చూపు విశ్వాసమే రక్షించునని సాక్ష్యము చెప్పు

చుండగా విశ్వాసమువలన మాత్రమే రక్షింపబడుదుమని ఒకడు ఎట్లు చెప్పగలడు !

## అబద్ధబోధ సత్యమును తిరస్కరించును

విశ్వాసమువలన మాత్రమే మనము నీతిమంతులముగా తీర్చబడుదుమనెడి అబద్ధ సిద్ధాంతమును నమ్మినచో, విధేయతతో కూడిన విశ్వాసము రక్షించునని దేవుడు తేటగా చెప్పిన బోధను తిరస్కరించినవారమగుదుము. దేవుడు తేటగా బోధించు మాటలను నీవు అంగీకరించినచో అపుడు మార్కు 16 : 16 ను తిరస్కరింపవలసిన అవసరము లేదు ("నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును"). పరిశుద్ధాత్మ తేటగా బోధించు బోధను నీవు తిరస్కరింపవలసిన అగత్యము లేదు. పరిశుద్ధాత్ముడు యిట్లు చెప్పుచున్నాడు. "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అపుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" (అ॥ కా॥ 2 : 38). ఫలములవలన ఒక చెట్టును గూర్చి చెప్పవచ్చును. విశ్వాసమువలన మాత్రమే మనము నీతిమంతులముగా తీర్చబడుదుమను సిద్ధాంతము పై రెండు లేఖనములను మాత్రమేగాక ఇంకను అనేక ఇతర వాక్యభాగములను కూడ త్రోసిపుచ్చుచున్నది. దేవుని వాక్యము బోధించుచున్నట్లుగా విధేయత చూపు విశ్వాసము వలన మనము నీతిమంతులముగా తీర్చబడుదుమని నమ్మినచో ఈ వాక్య భాగములను కూడ నిస్సందేహముగా అంగీకరింపగలము. వీటితో బాటు విశ్వసించుట, విధేయత చూపుటను గూర్చి చెప్పు ఇతర లేఖనములను కూడ నమ్మగలము.

పరిశుద్ధులందరికి ఒక్కసారే అప్పగింపబడిన విశ్వాసము (యూదా: 3) అనగా విధేయతచూపు విశ్వాసమని దేవుని వాక్యములో కొన్ని వందలసార్లు వివరింపబడినది. దయ్యములు విశ్వాసముంచుచున్న

గాని అవి రక్షింపబడుటలేదు ఏలయనగా వాటికి విధేయత చూపు విశ్వాసము లేదు (యాకో 2:19).

యేసుక్రీస్తునందుగల విశ్వాసము ద్వారానే మనము రక్షింపబడగలము (గలతి 3:26). ఈ విశ్వాసము మనలను క్రీస్తులోనికి బాప్తిస్మము పొందుటకు నడిపించును (గలతి 3.27). క్రీస్తునందే రక్షణగలదు (అ.కా. 4:12). విధేయత చూపు విశ్వాసము వలన మనము క్రీస్తునందుండగలము. అచ్చట రక్షణకు తప్ప మరిదేనికిని చోటు లేదు.

గనుక ఇపుడు విశ్వాసము వలన మాత్రమే మనము నీతిమంతులముగా తీర్చబడుదుమను మానవ సిద్ధాంతములను వదలి వేయుదము గాక! ఏలయనగా ఇది మానవ పారంపర్యాచారములలో నొకటై యున్నది (మత్త 15:8,9). మత సంస్కరణోద్యమ ఆరంభమునుండి ఈ సిద్ధాంతము ప్రబలుట వలన అనేకమంది మంచివారు ఈ సిద్ధాంతమును నమ్మిరి. అయితే విధేయత చూపు విశ్వాసము వలన నీతిమంతులముగా తీర్చబడుదుమనునది బైబిలు అంత పురాతనమైన బోధ, అనగా అది దేవుని వాక్యపు బోధయని మనము గ్రహింపవలెను.

మీరు ఎవరిని సేవింతురో నేడే నిర్ణయించుకొనుడి. అయితే నేనును నా యింటివారును విధేయత చూపు విశ్వాసము వలన నీతిమంతులముగా తీర్చబడుదుమను బైబిలు సిద్ధాంతమును అంగీకరింతుము (హెబ్రీ 5:9).

— జె.సి. బెయిలీ

---

## ఆజ్ఞాతిక్రమమే పాపము

**(1 యోహా 3 : 4)**

రెఫీదీములో నీళ్లులేవు

దేవుడు-ఇదిగో అక్కడ హోరేబులోని బండమీద నేను నీకు ఎదురుగా నిలిచెదను; నీవు ఆబండను కొట్టగా ప్రజలు త్రాగుటకు

దానిలోనుండి నీళ్లు బయలుదేరునని మోషేతో సెలవియ్యగా మోషే ఇశ్రాయేలు పెద్దల కన్నుల యెదుట అట్లు చేసెను.

మరల కాదేషులో... నీళ్లు లేకపోయెను యెహోవా మోషేకు ఇట్లు సెలవిచ్చెను: "ఈ జనమును పోగుజేసి వారి కన్నుల యెదుట ఆబండతో మాటలాడుము. అదినీకు నీళ్లు ఇచ్చును ... అప్పుడు మోషే తన చెయ్యి యెత్తి రెండుమారులు కొట్టగా నీళ్లు సమృద్ధిగా ప్రవహించెను".

మోషే దేవుని ఆజ్ఞను చాలా సులువుగా తిరస్కరించెను; "ఆబండతో మాటలాడుము"; గాని అతడు రెండుమారులు కొట్టెను. నిజమే ఒకప్పుడు కొట్టుట కూడా దేవుని ఆజ్ఞయేగాని ఇక్కడ పద్ధతి మారెను. మోషే అలక్ష్యము చేసి దేవునిపై తిరుగుబాటుదారుగా తీర్పు పొందెను. (నిర్గ 17 : 5-7, సంఖ్యాకాం. 20 : 1-13; 27 : 14, ద్వి. 32 : 51).

అవును ఈదినాలలో కూడా అనేకులు పా॥ ని॥ క్రొ॥ ని॥లలోని విధమును గ్రహించలేక తిరుగుబాటు భక్తితో క్రీస్తును పూజించుచున్నారు (2 కొరి 3 : 14-15).

తాపకరమైన పాము విషమునుండి తమప్రాణాలు రక్షించుకొను నిమిత్తము దేవుని ఆజ్ఞ ప్రకారము మోషే ఇత్తడి సర్పమును పైకెత్తెను. పాముకాటు తినినవాడు ఆ ఇత్తడి సర్పమును నిదానించి చూచుటవలన ప్రాణరక్షణ పొందెను.

నిజమే ఆ ఇత్తడి సర్పమును దేవుడు పాము విషమునుండి రక్షింపబడు నిమిత్తము సమయోచితంగా వినియోగించెను.

అయితే ఇశ్రాయేలు వంశీయులు ఆ ఇత్తడి సర్పమునకు గుడ్డిగ అర్థరహితంగా దాని పూజిస్తు ధూపము వేయ మొదలుపెట్టిరి. వారి సర్పభక్తి దేవుని దృష్టికి పాపమాయెను (సంఖ్య 21:8-9, 2 రాజు 18:4).

విచారమేమంటే ఈదినాల్లో కూడా క్రీస్తును నమ్మాము అంటూ క్రీస్తును ఆరాధిస్తున్నామంటూ ఇశ్రాయేలీయులకు సమయోచితంగా ఇచ్చిన ఆజ్ఞలను అనుసరిస్తు క్రీస్తుకు విరోధంగా పాపము చేయుచున్నారు (గల 5:4.)

ఇశ్రాయేలీయులను శపింపకూడదని బిలాముతో దేవుడు చెప్పెను. ఆమాట ఎన్నటెన్నటికి నిజమని మార్పులేనిదని నమ్మవలసిన బిలాము బాలాకు ధనమును ఆశించి మరలావెళ్లి అదే ప్రశ్నవేసి దేవుని శోధించెను. దుర్నీతివలన కలుగు బహుమానమును ఆశించిన బిలాము దేవుని యెదుట పాపియై శాపము పొందెను. సంఖ్యా 22,23, 24. అధ్యా. 2 పేతు 2:15-16.

ఈ రీతిగా దేవుడు పరిశుద్ధులకు ఒక్కసారి అప్పగించిన బోధ లేఖనములలో భద్రపరచబడి యుండగా నేటి నాయకులు క్రొ॥ ని॥ లేఖనములను విడచి "నాకు బయలుపర్చు దేవా" "నాకు తెలియపర్చు ప్రభువా" అని ప్రార్థిస్తూ క్రొత్త క్రొత్త సిద్ధాంతాలతో పొత్తుకుదరని సంఘాలు స్థాపించుకొని అపొస్తలులు బోధింపని పేర్లతో తమ సంఘాలను నడిపించుచున్నారు, (యూదా 3:11).

దేవుని మాట చెప్పిన దైవజనుడు యూదానుండి బేతేలుకు వచ్చి రాజుయొక్క అవిధేయతను గద్దించెను. రాజు అసలు విషయాన్ని గ్రహించి దైవజనుని గౌరవించి నా యింటికి వచ్చి అలసట తీర్చుకొనుమని కోరినపుడు దైవజను డిట్లనెను: "అన్నపానములు పుచ్చుకొనకూడదనియు నీవు వచ్చిన మార్గాన తిరిగి పోవద్దనియు యెహోవా వాక్కుచేత నాకు సెలవాయెను గనుక నాకు ఏమీ వద్దని చెప్పి" మరొక మార్గమున తిరిగిపోయెను.

అయితే ముసలి ప్రవక్త ఒకడు మార్గమధ్యములో దైవజనుని కలుసుకొని, "మరియూ దేవదూత యొకడు యెహోవాచేత సెలవు పొంది అన్నపానములు పుచ్చుకొనుటకై అతని నీయింటికి తోడుకొని

రమ్మని నీతో చెప్పెనని అబద్ధమాడగా దైవజనుడు మోసపోయి బే
బేతేలుకు వెళ్లి అన్నపానములు పుచ్చుకొని దేవుని నోటిమాట మీ
తిరుగుబాటు దారియై శాపము పొందెను (1 రాజు 13:1-32).

అపొస్తలులు ఇట్లు చెప్పిరి : మేము మీకు ప్రకటించిన సువా
గాక మరియొకటి మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూ
యైనను చెప్పిన యెడల వాడు శాపగ్రస్తుడు (గల 1:8-9).

దేవుడు అపొస్తలులద్వారా సెలవిచ్చిన ఆజ్ఞలన్నిటిని అ
సరించి సంఘం బోధించాలి, నడవాలి, నడిపించాలి. అపొస్తలు
ప్రకటించిన సువార్త కొ॥ క॥ గ్రంధమందు మనము చదువు
గ్రహించగలరీతిలో వ్రాయబడియున్నది (మత్త 28:20, 2 కొరి 1:13)

ఒకసారి అపొస్తలులచే అవునని ప్రకటించిన వర్తమాన
మరలా కాదనునట్లు లేదు గనుక యూదా దైవజనుడు బేతేలు
మోసపోయినట్లు మనము మోసపోనక్కరలేదు (2 కొరి 1:18-20).

అయ్యో! మోషే నీవెందుకు మాటలాడుట మాని రెం
మారులు రాతిని కొట్టావు! అయ్యో! ఇశ్రాయేలూ ఇత్తడి స
మును పూజించుట కొరకు కాదు గదా మీకిచ్చినది. ఎందుకు పూ
చితి! అయ్యో! బిలామూ ఇశ్రాయేలును శపింపవద్దు వారు ఆశీర్వది
బడిన వారని దేవుడు సెలవియ్యగా మరలా ఎందుకు వెళ్లి దే
శోధించితివి!

అయ్యో! యూదా దైవజనుడా దేవుని వాక్కు సెలవిచ్చి
మాటను మీరి బేతేలులో ఎందుకు అన్నపానములు పుచ్చుకొ
వయ్యా!

అయ్యో! శాఖోపశాఖలుగా వున్న సంఘములూ, అపొస్త
బోధను విడిచి ఎందుకు మీరు మీ స్వంత చట్టములు పెట్టి క్రీస్తు

ప్రకటిస్తారు! ప్రార్థిస్తారు! ఆరాధిస్తారు! పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ నిమిత్తం పోరాడుదము రండి. క్రొత్త నిబంధనను మాత్రం అనుసరించుదము రండి.

—పాల్ గూటం, గొల్లపల్లి.

---

## బాధ్యతనుండి పారిపోవుట

మానవ జీవితం బాధ్యతతో కూడినట్టిది. బాధ్యత అనునది ఓ పనిని సూచించుచున్నది. ఆ పనిని చెయ్యకపోనట్లయితే బాధ్యతను విస్మరించుటయే.

అమిత్తయి కుమారుడు యోనా. ఇతనికి యెహోవా వాక్కు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను: "నీనెవె పట్టణస్థుల దోషము నాదృష్టికి ఘోర మాయెను గనుక నీవులేచి నీనెవె మహాపట్టణమునకు పోయి దానికి దుర్గతి కలుగునని ప్రకటించుము". అయితే యోనా తర్షీషునకుపోవు ఒక ఓడను చూచి ప్రయాణమునకు కేవు ఇచ్చి యెహోవా సన్నిధిలో నిలువక ఓడ వారితో కూడి తర్షీషునకు పోవుటకు ఓడ ఎక్కెను (యోనా 1:1-3).

యోనా ఇక్కడ దేవుని యొద్దకు పరుగెత్తుటకు బదులు దేవుని నుండి పారిపోవుచున్న మనుష్యునివలె యున్నాడు. అనగా దేవునినుండి పారిపోవుచున్న యోనా తన బాధ్యతనుండి పారిపోవుచున్నాడు.

యోనాకు దేవుడు ఇచ్చిన ఆజ్ఞ (బాధ్యత) అర్థం కానట్టిది కాదు: "లేచి, నీనెవెకువెళ్ళి, దానికి దుర్గతి కలుగునని బోధించుమని చెప్పబడెను. యోనా తన యొక్క బాధ్యతను విస్మరించి పారిపోవడానికి గల కారణములు :

1. నీనెవె పట్టణము బహుళ దూరం కావచ్చు.

2. అసూయ : ఎందుచేతననగా నీనెవెలో ఉన్న ప్రజలు ఇశ్రాయేలీయులను బహుగా హింసించడం వల్ల.

కొన్నిసార్లు అసూయ దేవునిఆజ్ఞను పాటించకుండా ఆపుచేయును అంతేకాదు, యోనా హృదయం సరిగ్గాలేదు. ప్రేమలేదు, పట్టింపు లేదు, త్యాగంలేదు. అందుచేత అతడు బాధ్యత నుండి తప్పించుకొనెను తర్షీషుకు పారిపోవ ప్రయత్నించెను.

తర్షీషు పట్టణము ఎక్కడ ఉండినను తేలిక ప్రదేశమును సూచించుచున్నది అనగా తనకు తోచిన విధానంగా చేయుటకును, తన మార్గమును తానే కలిగియుండుటను చెప్పుచున్నది.

యోనా పారిపోవుటకు పరిస్థితులు కూడ కలసివచ్చెను. ఓడ సిద్ధంగా వుంది. దానిలో సీటు దొరికినది. అంతియేకాదు టికెట్ కొనుటకు డబ్బులు ఉన్నవి. మనము బాధ్యతనుండి పారిపోవునప్పుడు ఆ పని మిక్కిలి తేలికగా యుండునట్లు అపవాది సహాయం చేయును.

యోనా బాధ్యతనుండి పారిపోవడం వల్ల అతనికి గొప్ప విపత్తు సంభవించియున్నది. అందుచేతనే దేవుని ఉగ్రతకు గురిఅయ్యాడు దాని ఫలితమే సముద్రంలో తుఫాను రావడం, యోనాను సముద్రంలో పడవెయ్యడం, మూడు దినములు మత్స్యము కడుపులో ఉండటం. తన తప్పిదం తెలుసుకున్న తరువాత యోనా ప్రార్థించగా దేవుడు యోనాను కనికరించెను. యెహోవా మత్స్యమునకు ఆజ్ఞ ఇయ్యగా అది యోనాను నేలమీద కక్కివేసెను. అప్పుడు యోనా తిరిగి దేవుడు తనకు ఆజ్ఞాపించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించెను.

## క్రైస్తవుడు అతవి బాధ్యత

క్రైస్తవుని యొక్క జీవితం బాధ్యతయు, సేవతో కూడి యున్నది. 'బాధ్యత' అనుమాట క్రొత్త నిబంధనలో రెండుసార్లు మాత్రమే కనపడుచున్నది (లూకా 17:10, రోమా 15:27).

బాధ్యతను గూర్చిన ఉదాహరణలు మరియు అది వర్తించు విధము:

1. ఒకని నొకడు ప్రేమించుకొనుట.

"ప్రియులారా, దేవుడు మనలను ఈలాగు ప్రేమింపగా మన మొకని నొకడు ప్రేమింపబద్ధులమై యున్నాము" (1 యోహాను 4:11). ఇది స్పష్టంగా వున్నది.

"మీరు ఒకరినొకరు ప్రేమింపవలెనని మీకు క్రొత్త ఆజ్ఞ ఇచ్చుచున్నాను. నేను మిమ్మును ప్రేమించినట్టే మీరును ఒకరినొకరు ప్రేమింపవలెను" (యోహాను 13 : 34).

2. ఆరాధన :—

"దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను" (యోహాను 4 : 24). ఇదిస్పష్టంగా ఉన్నది.

"కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరి యెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును, సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రీ 10:25).

ఒంట్లో బావుండనప్పుడు, బంధువులు వచ్చినప్పుడు సాకుల ద్వారా ఆరాధన ఎగగొట్టినచో యోనావలె నేటి క్రైస్తవులు కూడ బాధ్యతను మరచిపోవుదురు. తద్వారా పాపం సంభవించును. ప్రతి ఆదివారం ఆరాధనకు, సాయంకాలం జరుగు సువార్త కూటమునకు, అలాగే ఆయాసమయాల్లో జరుగు బైబిల్ స్టడీకు హాజరవ్వనిచో బాధ్యతనుండి తప్పిపోవుటయే; అంతియేకాదు ఇతరులను క్రీస్తులోనికి

తీసుకురాకపోవడం కూడ బాధ్యతనుండి పారిపోవుటే. బాధ్యత తప్పించుకొనలేనట్టిది. బాధ్యత మార్పిడి చేయలేనట్టిది. బాధ్యతనుండి విముక్తి పొందవలెనంటే దానిని నెరవేర్చుటయే భాగ్యము. బాధ్యతనుండి పారిపోవుట అనగా అవిధేయత చూపుట. జీవితం బాధ్యతతో కూడినదని గుర్తించి దానిని నెరవేర్చుట క్రైస్తవుని యొక్క విధియైయున్నది.

నీవు ఇంకను క్రీస్తులోనికి రాకపోయినట్టయితే క్రీస్తులోనికి రావలసిన బాధ్యత నీపైయున్నది. నీవు క్రీస్తులోనికి రావడానికి ముందుగా వాక్యమును విను (రోమా 10 : 17; అ. కా. 16 : 14). విన్న వాక్యమునందు విశ్వాసముంచు (అ. కా. 16 : 31; హెబ్రీ 11 : 6); విశ్వాసముంచిన తరువాత మారుమనస్సు పొందు (అ. కా. 17 : 30; లూకా 13:3), తరువాత యేసుప్రభువని నోటితో ఒప్పుకో (రోమా 10 : 9-10; మత్తయి 10 : 32, 33); అటు తరువాత ఆయన ఆజ్ఞకు విధేయుడవై బాప్తిస్మము పొందు (మత్తయి 28:18-20). బాప్తిస్మం రక్షించును (మార్కు 16:16). బాప్తిస్మం పాపక్షమాపణ యిచ్చును (అ. కార్య. 2:38). బాప్తిస్మము పాపములు కడిగివేయును (అ. కార్య 22 : 16). యేసు తప్ప వేరే రక్షకుడు లేడు (అ. కార్య 4 : 12).

— ఇసుకపల్లి ఇజ్రాయేల్
కాకినాడ-4

---

## క్రీస్తు యొక్క వ్యక్తిత్వము
### (The Personality of Christ)

"ఆదియందు వాక్యముండెను". యోహాను 1 : 1

సృష్టియొక్క వైపరీత్యములు మనలనావరించి యున్నవి. అవి మానవ జ్ఞానమునకు అతీతము నిగూఢమైనవి. సూక్ష్మబుద్ధి కలవారు వానిని దృష్టించినపుడు వారిని అనేక ప్రశ్నలు ఎదుర్కొనును. సహజ

ముగా సృష్టి దానంతటదే కలిగినదా లేక దానిని కలిగించిన మహా త్తర శక్తి కలదా అనునది మొదటి ప్రశ్న. ఈ విషయములో నాస్తికులు నిశ్శబ్దమును వహింతురు. పరిణామవాద పోషకులు సృష్టి దానంతటదే కలిగినదని చెప్పుదురు. కాని వారి వాదనకు శాస్త్రాధారము లేదు.

అయితే ఆత్మపూర్ణుడైన యోహాను సృష్టికొక కర్తయున్నాడని చూపుటకు ఆదియందు వాక్ (Logos) ఉండెనని వ్రాయుచున్నాడు. Logos అను గ్రీకు పదమునుండి (logic) తర్కము అను పదము నిష్పన్నమైనది. తార్కికవ్యక్తి (Logical Person) హేతుబద్ధమునకు కట్టుబడి యుండును. తార్కిక వ్యక్తియే ఒక మహా త్తరశక్తి లేక ప్రజ్ఞ లేక ప్రాజ్ఞుడు (Intelligence). విశ్వములో నేదియు కలుగకముందే, అనాదియందే ఈ వాక్ (మహా త్తరశక్తి లేక తార్కిక వ్యక్తి) ఉన్నదనియు, ఈ మహా త్తరశక్తి, లేక ప్రజ్ఞయే యేసుక్రీస్తు అనియు యోహాను చెప్పుచున్నాడు. ఆదియందున్న దేవుడు (వాక్) విశ్వముయొక్క సృష్టికి కారణభూతుడని మోషే వ్రాసెను. (ఆది.కా 1 అధ్యా). ఇటుకలు, సున్నము ఒకచోట వేసిన అవి రెండును కలసి గోడలుగాను, సౌధముగాను రూపొందవుగాని వానికి రూపకల్పననిచ్చు ప్రజ్ఞ యుండవలెను. సృష్టి క్రమబద్ధమైనది. కాన ఈ క్రమబద్ధమైన సృష్టిని కలిగించుటకొక తార్కికవ్యక్తి లేక ప్రజ్ఞ యుండవలెను. ఈ ప్రజ్ఞయే వాక్.

ఈ మహా త్తరప్రజ్ఞ కంటికి దృశ్యమైనదికాదు. స్పర్శకు లోనైనదికాదు. దీనికి వ్యక్తిలోనే కాని వేరుగ ఉనికిలేదు. అందువలననే ఆదియందు వాక్ ఉండెనని చెప్పినపుడు మూర్తిమత్వమును ధరించిన యేసుక్రీస్తును యోహాను ప్రదర్శించుచున్నాడు. వాక్ యొక్క ప్రాథమికార్థములు-ప్రజ్ఞ (Intelligence) బౌద్ధికము (Reason) లేక తర్కము. ఇవి యేసుక్రీస్తు మూర్తిమత్వమునకు అంగములు. వాక్ కేవలము

శక్తియేగాని వ్యక్తికాడని తలంచుట అపరాధమగును. ఈ వాక్ కాలమ
(Time) దిక్ (Space) లయొక్క పరిభావముల నధిగమించిన వ్య

నరావతారి కాక పూర్వము క్రీస్తు మూర్తిమత్వము భౌతి
(Material) మైనదికాదు. ఆయన ఆత్మీయుడనియు అభౌతి
(Immaterial) స్థితి కలవాడనియు వాక్ సూచించుచున్నది. ఆయన
నరావతారియైన మీదట ఆయనకుగల స్థితికిని, పరలోకములో నున్న
పుడు ఆయనకుగల స్థితికిని భేదమున్నను, ఈ లోకములో జీవించిన
కాలము ఆయన సనాతనస్థితి (eternal stage) లో అనగా నిత్య
త్వములో మార్పులేదు.

యోహాను 1:2 వచనము పురుషలింగ ఏకవచనములో నున్నది.
కాన వాక్ క్రీస్తుయొక్క మూర్తిమత్వమును సూచించుచున్నదనుటకి
రెండవ కారణము.

క్రీస్తు తన సనాతన స్థితిలో వాక్ అని ఎందుకు పిలువబడుచు
న్నాడు? మానవుడు తన పంచేంద్రియముల ద్వారా ఆయనను చూ
లేడు; గ్రహించలేడు. తన భౌతిక ఆత్మతోనే చూడగలడు. క్రీస్తు
ఆత్మ గనుక ఆయనను చూచువాడు కూడ ఆత్మతోనే దృష్టించగలడు.
నరులలో ఆత్మ యొకటి ఉన్నది (యోబు 32:8). నరుల ఆత్మ
యెహోవా పెట్టిన దీపము (సామె 20:27).

మన ఆత్మలను రక్షించుటలో ఆయన శ్రద్ధగలిగి యున్నాడు.
ఇదియే ఆయన ముఖ్యమైన పని. ఆయనతో నిరంతరము నిలుచునవి
ఆత్మలే కదా! అపొ.కా. 7:59. క్రీస్తు ఆత్మ నరులతో సహవాసము
కలిగియుండుటకు ఆయన నరావతారమెత్తువరకు వేచియుండలేదు.
గాని నరావతారి కాకపూర్వమే, తన సనాతన స్థితిలోనే దూత రూపమున
ఈ ఆత్మీయ కార్యమును జరిగించెను. ఆది.కా. 16:7-13; 22:11-18
24:40; 31:11-13; 48:15, 16.

మరియొక విధముగాకూడ క్రీస్తు వారిని దర్శించెను. ఆది కా. 18:1-33; 32:24-32. ఆయన నిరంతర వాక్ గాన మానవావతార మెత్తకముందునుండియే రక్షణ కార్యక్రమము కొనసాగుచున్నదని యోహాను సూచించుచున్నాడు.

ఈ వాక్ ప్రపంచ సృష్టికి వెనుకనున్న మహత్తర శక్తి లేక ప్రజ్ఞ ఇప్పుడున్న రీతిని విశ్వమంతటికి రూపుకల్పననిచ్చిన మేధావి (mind) సర్వశక్తి గలవారిలో నొకడనిగాని, ఆత్మలలో నొక ఆత్మని గాని భావించుట అసంగతము. అయితే ఆయన మహత్తర శక్తిగల దైవము; పరమాత్మ; సాటిలేని బౌద్ధికశక్తి; సర్వజ్ఞుడు.

భాషణము (speech) వాక్ యొక్క మూలార్థము. తలంపు (thought) లేనిదే భాషణములేదు. ఇతరుల తలంపుల నెఱుంగుట కష్టతరము. కాని అవి భాషణ రూపమును దాల్చినపుడు గ్రాహ్యమగును. అదే రీతిని దేవుడు అనుగ్రహించిన ఆత్మలు మనకున్నను, ఆయన మనస్సును లేక హృదయములోను గ్రహించుట అసాధ్యము. అందువలననే మానవ లోకము ఆయనను గ్రహించునట్లు మానవ భాషణములోనే మనతో మాట్లాడుటకు వాక్ అయిన క్రీస్తు మానవ జన్మ మెత్తినాడు. దైవ సంకల్పమును నెరవేర్చినాడు. నిన్ను నన్ను విమోచించినవాడు.

మన ఆత్మలతో మనము చూడగలిగిన వాక్; మనతో సంభాషించు వాక్; నిన్నునేడు నిరంతరమున్న వాక్; విశ్వమును సృష్టించిన వాక్.

టి. ప్రేమానందం
కాకినాడ

---

సత్యవాక్కును చదివి అనేకులు మేలు పొందుచున్నారు. మీరు చదవండి; మీ మిత్రులకు అందజేయండి.

# దేవుడు పక్షపాతియా?

## (Is God a Respector of Persons?)

"పేతురు నోరు తెరచి ఇట్లనెను - దేవుడు పక్షపాతికాడని నిశ్చయముగా గ్రహించియున్నాను; ప్రతిజనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయన అంగీకరించును" (అపో. కార్య. 10 : 34, 35).

దేవుడు పక్షపాతా? కాడా? పరిశుద్ధాత్మ ప్రేరణతో మాట్లాడుచు పేతురు, దేవుడు పక్షపాతి కాడని చెప్పుచున్నాడు. నిజమే భూమిమీద మనం పక్షపాతులమైయున్నట్లు దేవుడు పక్షపాతికాడు. ఒక మనుష్యుని యొక్క, వర్ణము, ధనము, విద్య, సాంఘికస్థాయి మొదలగు వాటిని బట్టి విచక్షణ చూపించడు. "మనుష్యుడు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు ... మనుష్యులుపై రూపమును లక్ష్యపెట్టుదురుగాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును" (1 సమూయేలు 16 : 7). అయితే దేవుడు ఒకరకమైన ప్రజలను లక్ష్యపెట్టును. ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయన లక్ష్యపెట్టును.

నోవహు కాలమునాటి జనసంఖ్య మూడు బిలియన్లుండ వచ్చునని కొందరు అంచనా వేసారు. వారందరిలోను ఓడను నిర్మించుటకు దేవుడు నోవహును ఎంచుకొన్నాడు. అప్పుడు భూమి మీద నున్న దుష్టులందరిని నాశనము చేయుటకు దేవుడొక గొప్ప జలప్రళయాన్ని పంపించాడు. నోవహు అతని కుటుంబము దేవుడు చెప్పినరీతిగా ఓడలో ప్రవేశించినందున మానవ జాతి అంతటిలోను వారే రక్షింపబడిరి. ఇక్కడ దేవుడు పక్షపాతము చూపాడా? లేదు, గాని దేవుడు ఒక రకమైన ప్రజలను లక్ష్యపెట్టడు: "అయితే నోవహు యెహోవా దృష్టియందు కృపపొందిన వాడాయెను...నోవహు నీతిపరుడును తన తరములలో నిందారహితుడునై యుండెను. నోవహు దేవునితో కూడ నడిచిన వాడు" (ఆది 6 : 8, 9).

అనేక జనాంగములకును, ఇశ్రాయేలు జనాంగమునకును అబ్రాహామును తండ్రిగా ఎంచుకొన్నప్పుడు దేవుడు పక్షపాతము చూపించాడా ? మిగిలిన వారందరి పైగా దేవుడు అబ్రాహామును ఎందుకు ఎంచుకొన్నాడు ? దీనికి జవాబు ఆదికాండము 18 : 19లో కనబడుచున్నది : "అబ్రాహామును, తన తరువాత తనపిల్లలును తన యింటివారును నీతి న్యాయములు జరిగించుచు, యెహోవా మార్గమును గైకొనుటకు అతడు వారి కాజ్ఞాపించినట్లు నేనతని ఎరిగియున్నా నని" దేవుడు చెప్పుచున్నాడు.

దావీదును ఇశ్రాయేలు రాజుగా ఎంచుటలో దేవుడు పక్షపాతము చూపించాడా? ఆ కాలములో ఇశ్రాయేలులో నున్న వారందరిని విడిచి దేవుడు దావీదునే ఎందుకు ఎంచుకొన్నాడు? దావీదు "తన చిత్తానుసారమైన మనస్సు గలవాడని" దేవుడెరుగును గనుక అతనిని ఎంచుకొన్నాడు (1 సమూ 13:14; అపొ.కా. 13:22).

తార్సువాడైన సౌలు ప్రభువుయొక్క శిష్యులను బాధించుటయు హత్యచేయుటయు కొనసాగిస్తున్నాడు (అపొ.కా. 9:1). అయినను ఈ మనుష్యునికి పునరుత్థానుడైన క్రీస్తు దమస్కు మార్గములో కనబడుటకు ఎంచుకొన్నాడు. ప్రతివానికి కనబడడానికి క్రీస్తు నిశ్చయించుకోలేదు. క్రీస్తు పక్షపాతము చూపించాడా ? రక్షించబడడానికి సౌలు యేమి చేయాలో పోయి అతనికి చెప్పుమని ప్రభువు అననీయను అతని దగ్గరకు పంపాడు, "నీవు వెళ్లుము, అన్యుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల ఎదుటను నా నామము భరించుటకు ఇతడు నేనేర్పరచుకొనిన సాధనమై యున్నాడు" అని ప్రభువు చెప్పాడు (అపొ. కా. 9:15). సౌలు ఎందుకు ఎంచుకోబడ్డాడు? సమర్పించుకొనిన అతని ప్రవర్తనను బట్టి దేవుడతని ఎంచుకొన్నాడు. కొన్ని సంవత్సరాల తరువాత, ఈ మనుష్యుడే ఇట్లు వ్రాసాడు : "పూర్వము దూషకుడను హానికరుడనైన నన్ను తన పరిచర్యకు నియమించి నమ్మకమైన వానిగా

ఎంచినందుకు నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనై యున్నాను. తెలియక అవిశ్వాసము వలన చేసితిని గనుక కనికరింపబడితిని. మరియు మన ప్రభువుయొక్క కృపయు క్రీస్తుయేసునందున్న విశ్వాసమును ప్రేమయు అత్యధికముగా విస్తరించెను. పాపులను రక్షించుటకు క్రీస్తుయేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మ తగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది. అట్టి వారిలో నేను ప్రధానుడను" (1 తిమో 1:12-15).

వీటిని బట్టియు మరియు అనేక లేఖనములను బట్టియు దేవుడు పక్షపాతి కాడు గాని, మానవులలో ఆయన కిష్టమగు లక్షణముల నాయన లక్ష్యపెట్టువాడని మనము గమనించగలము. నీ వెట్టి లక్షణములను గలిగినవాడవు? ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొనువానిని ఆయన అంగీకరిస్తాడు. నీ జాతి, కులము, రంగు ఆర్థికస్థితి ఎట్లున్నను, నీవాయనకు భయపడి లోబడి నడుచుకొను చున్నయెడల ఆయన నిన్ను తప్పక అంగీకరిస్తాడు.

—రానీ లోవే.

## బబులోను హెచ్చరిక

## *(The Warning of Babylon)*

"అప్పుడు రాజ్యములకు భూషణమును కల్దీయులకు అతిశయాస్పదమును మహాత్మ్యమునగు బబులోను దేవుడు పాడుచేసిన సొదొమ గొమొర్రాల వలెనగును. అది మరెన్నడు నివాస స్థలముగా నుండదు. తరతరములకు దానిలో ఎవడును కాపురముండడు. అరబీయులలో ఒకడైనను అక్కడ తన గుడారము వేయడు, గొర్రెల కాపరులు తమ మందలను అక్కడ పరుండనియ్యరు. నక్కలు అక్కడ పండుకొనును,

గుడ్లగూబలు వారి యిండ్లలో ఉండును. నిప్పుకోళ్ళు అక్కడ నివసించును కొండమేకలు అక్కడ గంతులువేయును" (యెష 13:19-21).

బహుశ బబులోను కంటె సుందరమైనది, గొప్పదైనది మరొక పట్టణము లేదు. అది బహు పురాతనమైన పట్టణం. అది బహుశ ఆది 11:9లో చెప్పబడిన బాబెలుపురము కావచ్చును. 'బబులోను' అనగా దేవుని గుమ్మము అని యర్థము. బాబెలు అంటే తారుమారు అని యర్థము. లేఖనములలో దానికున్న ప్రాముఖ్యత అట్టిది.

బబులోను మహాపట్టణాన్ని వర్ణించుటకు మనకు స్థలము చాలదు గాని అది చతురస్రాకారముగ కట్టబడెను. దానికి నాలుగు ప్రక్కల 325 అడుగుల ఎత్తు, 85 అడుగుల మందముగల గోడలు కట్టబడెను. ఒక్కొక్క గోడ 15 మైళ్ళ పొడవుండెను. ఒక్కొక్క గోడలో 15 పెద్ద యిత్తడి గుమ్మములుండేవి. ప్రతి గుమ్మమునుండి దానికి ఎదురుగా యున్న గోడలోని గుమ్మము వరకు విశాలమైన వీధులుండేవి. ఈ విధంగా పట్టణమంతా 576 పెద్ద చతురస్ర భాగాలుగా విభజింపబడ్డాయి. వీటి లోపలి స్థలములు తోటలుగా చేయబడితే, బయట అంచులలో యిండ్లు నిర్మించబడ్డాయి.

నాటి విజ్ఞాన శాస్త్రములోని ప్రతిశాఖ అక్కడే ఆరంభించబడెను గనుక, తూర్పుదేశపు నాగరికత అంతా, నెలలు, వారములు, సంవత్సరములు, సమయము మొదలగువాటి లెక్కకొరకు బబులోను మహా పట్టణము వైపే చూచేవారు. సూర్యగడియారములను (Sun Dials) నీటి గడియారములను ఐగుప్తు బబులోనునుండి తీసుకొని వెళ్ళేది. అది ఎంత ఘనకీర్తి నొందిన పట్టణమంటే అది ఎన్నడు నాశనం కాదని దాని రాజులు ప్రజలు తలంచేవారు. గాని వారు తప్పు! వారు అజాగ్రత్త పరులయ్యారు. పాపభోగాలలో మునిగిపోయి, వారు దేవుని మరచారు. దేవుడు ఈ మహా పట్టణముపై తన తీర్పును ప్రకటించాడు. దేవుడేమైతే శాసించాడో దానిని నెరవేరుస్తానని బబులోను గూర్చిన హెచ్చరిక మనకు తెలియజేయుచున్నది. దేవుడెంత ఖచ్చి

తంగా తీర్పు చెప్పాడో అంత ఖచ్చితంగా పూర్తిగా అది నెరవే
అది నాశనము చేయబడతాదని ప్రవక్తలు ముందుగనే హెచ్చ
చేసారు, గాని ప్రజలు దానిని ఖాతరు చేయలేదు.

బబులోను మహాపట్టణం నాశనం చేయబడింది. అట్లే
దేవుని మరచి ఆయనకు అవిధేయత చూపుచు జీవించు వార
నాశనమవుతారు. గతంలో దేవుడిచ్చిన హెచ్చరికల దృష్ట్యా ఇ
మనం ఆయనకులోబడుటకు ప్రోత్సహింపబడాలి. నీవు మరణం,
నాశనములను గూర్చి ఎన్నడైనా ఆలోచించావా! పరలోక
నరకానికి గల తారతమ్యాన్ని ఎన్నడైనా గమనించావా? ఒకడు ప
లోకాన్ని పోగొట్టుకొంటే, అంతా పోగొట్టుకొన్నట్లే. మరణం వస్తు
దని ఆ తరువాత తీర్పు జరుగునని అందరు ఎరిగినదే. అయితే మన
చేసిన పొరబాటు మరణించిన తరువాత తెలిసికొన్నట్లయితే దాని
రైటు చేయడానికి ఇక సమయం యేమీ వుండదు. ఎందువలన
మరణానంతరం ఇక వున్నది తీర్పే.

—రోబర్ట్ M. వా

*From*
**SATYA WAKKU**
**P.O. Box. 80**
**KAKINADA-533 001**

**No.**

**To**
..............................
..............................
..............................
..............................